# వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు

**విశాలాంధ్ర-గుంటూరు:** మోదీ హఠావో దేశ్ కి బచావో అనే నినాదంతో 137వ ప్రపంచ కార్మిక పర్వదినం మేడే కార్మిక

గర్జన(శ్రామిక ప్రదర్శన) జరుగుతోందని హమాలీ ముఠా ఫెడరేషన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు తెలిపారు. మేడే సందర్భంగా స్థానిక ఏటుకూరు రోడ్డు, సంగడిగుంటలో గల నగర ముఠా కార్మిక సంఘం కార్యాలయం నుంచి జరిగిన శ్రామిక ప్రదర్శన బండ్ల బజారు, పూల మార్కెట్, హిమని సెంటర్, జిన్నాటవర్, లీలామహల్ మీదుగా కొత్తపేట సీపీఐ కార్యాలయం వరకు జరిగింది. ప్రదర్శనలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, ప్రజా నాట్యమండలి జాతీయ నాయకులు పులి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఏఐటీయూసీ పతాకాన్ని చల్లా చిన ఆంజనేయులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరం హే మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పనిదినం కోసం ఆందోళన నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో 8 మంది కార్మికులు బలిదానంతో రక్తంతో తడిసిన చొక్కా ఎర్రజెండాగా మారి నేడు ప్రపంచ కార్మికులకు జయకేతనంగా ఎగుర వేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్‌బాబు, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ప్రధాన కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సీపీఐ నాయకులు చల్లా మరియదాసు, నూతలపాటి చిన్న, జగన్నాథం, శిలవేలు శివ, ఎస్‌కే సుభాని, తుపాకుల శివ, జంగాల చైతన్యం, బోయపాటి శ్రీకాంత్, రామినేని శివయ్య, కొత్త శివారెడ్డి, రేగుల రాఘవ, కొత్త నాని, రామినేని శ్రీను, గోవాడ సాంబయ్య, రోశిరెడ్డి, ఆదం, మల్లెబోయిన పిచ్చయ్య, కొంగళి కోటయ్య, కొండ, టి.శ్రీనివాసరావు, బాబు, వై.వెంకటేశ్వర్లు, నారాయణ, యర్రంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**అశోక్ నగర్ శాఖ ఆధ్వర్యంలో:**

స్థానిక అశోక్ నగర్ ప్రాంతంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అశోక్ నగర్ శాఖ కార్యదర్శి ఆకిటి రామచంద్రుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలు అశోక్ నగర్ ప్రాంతంలోని ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, బొడ్డుపల్లి విజయ్ కుమార్, సుధీర్, బెజవాడ వెంకటేశ్వర్లు, మాధగోని సత్తయ్య, ఎరుకల సత్తయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, శివకుమార్, బెజవాడ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**2వ డివిజన్‌లో:** స్థానిక 2వ డివిజన్ వెంకటేశ్వరరావు కాలనీలో సీపీఐ పతాకాన్ని సీపీఐ

నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, చల్లా మరియదాసు, డివిజన్ కార్యదర్శి భాస్కర్, ఏసు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌లో:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, అధ్యక్షులు బందెల రవికుమార్, కోశాధికారి కోటి వీరాంజనేయులు, కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ వార్డులలో ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు.

**నగర ఐరన్ విభాగంలో:** ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు ఆధ్వర్యంలో నగరంలోని ఐరన్ విభాగం మొత్తం జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా సివిల్ సప్లయీస్‌లో యూనియన్ సీనియర్ నాయకులు దానం, రావుల అంజిబాబు, డేవిడ్, కాంతారావు తదితరులు పాల్గొని జెండాలను ఎగురవేశారు. బండ్లబజారులో ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ముసల లక్ష్మయ్య, ఆంజనేయులు, అమరలింగం, హసన్, వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిన్నింగ్ విభాగంలో ఏఐటీయూసీ జెండాను రావుల అంజిబాబు, బోయపాటి శ్రీకాంత్ తదితరులు ఎగురవేశారు. బైండింగ్ వర్కర్స్ యూనియన్‌లో ఏఐటీయూసీ జెండాను రావుల అంజిబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.శ్రీనివాసరావు, బాబు, వై.వెంకటేశ్వర్లు, పొట్టి శ్రీను, వై.శ్రీనివాసరావు, మధు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు వైద్యం :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తూర్పు నియోజకవర్గంలో 'మేడే' వేడుకలు

సోమవారం ఉదయం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా పాతగుంటూరు కొల్లి శారదా కూరగాయల మార్కెట్ పక్కన నగరపాలక సంస్థ రోజువారీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే ముస్తఫా పాల్గొని కార్మిక జెండా(వైఎస్సార్ టీయూసీ)ను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్‌తో కలిసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద పలు ఆటో యూనియన్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటాల ఫలితమే కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నామని, ఏ రంగంలోనైనా కార్మికులు వెట్టి చాకిరి చేయకుండా పని గంటలు, వేతన భత్యము, కార్మిక భద్రత వంటివి పరిగణలోకి తీసుకోవాలని ఉద్యమాలు జరిపిన ఫలితమే కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

**గుంటూరు వైద్యం :** మేడే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం

గుంటూరు మిర్చియార్డ్‌లో 'మేడే' వేడుకలు యార్డ్ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. మిర్చి యార్డ్ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే 'మేడే'అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఐ.వెంకటేశ్వర రెడ్డి, యార్డ్ ఇన్‌ఛార్జ్ కె.శివారెడ్డి, గ్రేడ్-2 సెక్రటరీ పి. సుబ్రమణ్యం, అసిస్టెంట్ సెక్రటరీ పి. శ్రీకాంత్, ఎగుమతి తోలకం రాసి ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు గంట వెంకయ్య నాయుడు, ఎగుమతి కమిటీ సభ్యులు, ముఠా కార్మికులు, పొందూరు ప్రసాద్ పాల్గొన్నారు.

**తుళ్లూరు:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో మే డే సందర్భంగా కార్మిక జెండాను తాడికొండ నియోజకవర్గ ఏఐటీయూసీ

అధ్యక్ష కార్యదర్శులు షేక్ నాగుల్ మీరావలి, జీవీ రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి దేవునిదయ, స్వామి, మల్లేశ్వరరావు, నరేష్, మొవ్వా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పెదనందిపాడు :** మేడే సందర్భంగా పెదనందిపాడు మండలంలోని ఉప్పలపాడులో స్థానిక సీపీఐ కార్యాలయంలో

గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండి సమస్యల మీద పోరాడాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు రమణ, ప్రతిపాడు మండల కార్యదర్శి ఆదేశ్వరరావు, బి.బ్రహ్మయ్య, ఉప్పలపాడు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడులో:** ప్రత్తిపాడు మండలంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సివిల్ సప్లై ఆఫీసులో మేడే వేడుకలు



నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై ఆఫీసులో జెండా ఆవిష్కరించారు. సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, సివిల్ సప్లై మేస్త్రి బాబురావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర-తెనాలి :** "ప్రపంచ కార్మికులారా ఏకం కండి" నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించు మేడే కార్యక్రమాలు తెనాలిలో సోమవారం విస్తృతంగా నిర్వహించారు. పట్టణమంతా ఎర్రజెండాలు, తోరణాలతో ఎర్రకాంతులు ఎదజల్లాయి. తెనాలి సిపిఐ, ఏఐటియుసి, యువజన, విద్యార్థి, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మేడే పట్టణమంతా ఘనంగా నిర్వహించారు. తెనాలి సిపిఐ కార్యాలయ ప్రాంగణంలో ఏఐటియుసి పతాకాన్ని జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షుడు గురుబ్రహ్మం, సిపిఐ పతాకాన్ని తెనాలి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు ఆవిష్కరించారు. పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, యువజన సమాఖ్య కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పాశం వెంకటేష్ స్వాగతం పలికి మేడే ప్రాముఖ్యతను వివరించారు.

సిపిఐ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

16వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న సాయిమాధవ్

పట్టణ 16వ వార్డులో నూతనంగా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జెండా దిమ్మెను నిర్మించారు. తెనాలి నియోజకవర్గ ఏఐవైఎఫ్ కార్యదర్శి నాగరాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయిమాధవ్ ఏఐటియుసి పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతూ, దశాబ్దం క్రితం చికాగో పట్టణంలో కార్మికుల హక్కుల కోసం ఎన్నో త్యాగాలు చేసారని, నాటి నుండి నేటి వరకు ప్రపంచంలో కార్మికులు మేడే పండుగను జరుపుకుంటున్నారని చెప్పారు. నేటి కార్మికులు, కర్షకులు ఆ స్ఫూర్తితో ఉద్యమాలు, సమ్మెలు చేసి తమ హక్కులను సాధించుకోవాలని, సంఘాల ఉన్నతికి పాటు పడాలని పిలుపునిచ్చారు. తెనాలి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సింగారావు నాటి పరిస్థితులను తెలియజేస్తూ నేడు దేశంలో మోదీ, జగన్మోహన రెడ్డి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని, వారిని సాగనంపేందుకు అందరూ కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమములో కిరణ్, పాశం వెంకటేష్, బొల్లిముంత కృష్ణ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక స్వరాజ్ టాకీస్ సెంటర్‌లో మేడే సందర్భంగా సిపిఐ (యం.ఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో ప్రకాశరావు, కనపర్తి బెన్‌హర్, ప్రముఖ న్యాయవాది జియస్ నాగేశ్వరరావు, ఎం.పి. రామ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ సిపిఐ పతాకాన్ని, ఏఐటియుసి తెనాలి అధ్యక్షుడు గురుబ్రహ్మం ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపిసిపిడిసియల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రఘు, కమ్యూనికేషన్ సెక్రటరి ఎం.శ్రీకాంత్, బి.శివ శ్రీనివాస్, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు. సాలిపేటలో ట్రెడ్‌బాల్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో ఏఐటియుసి ర్యాలీ నిర్వహించారు. ఏఐటియుసి పతాకాన్ని బొల్లిముంత కృష్ణ ఆవిష్కరించారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం అసోసియేషన్ కార్యదర్శి బషీర్, ట్రెడ్‌బాల్ యూనియన్ నాయకులు వి.రాంబాబు, ప్రదీప్, కె.వి.రాఘవులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఏపీ

మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం నందు యూనియన్ బ్రాంచి అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం ఉదయం 137వ 'మేడే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్మికుల ఐక్యత చిహ్నమైన మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికుల పని దినాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఈ కోడ్‌లు వల్ల కార్మికులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో కార్మికులంతా ఏకమై నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయించే దిశగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ బ్రాంచి అధ్యక్షులు ఆర్.రవిశంకర్, బండారు రాంబాబు, సీహెచ్. కృష్ణ, కె.అబ్రహాం, ఆర్.కోటేశ్వరరావు, డి.కుమార్ రాజా, షేక్.మస్తాన్ బీ. కె.జ్యోత్స్నా, బీజే బాలాజీ, డోలా వెంకటేశ్వరరావు, డోలా శ్రీనివాసరావు, పి.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

**'భీమ్ భారత్' కార్యాల యంలో :** భారతదేశంలో మొట్టమొదటి కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన మహాను‌భావులు నారాయణ్ మెఖంజీ లొఖాండే అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్య

క్షులు పాగళ్ళ ప్రకాష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అరండల్‌పేటలో ఉన్న 'భీమ్ భారత్'కార్యాలయంలో భీమ్ భారత్ జిల్లా నాయకులు యరగుంట్ల సుజాతరావు అధ్యక్షతన 'మేడే' వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.

**'మేడే' ఓ మహత్తర పోరాట దినం :** మేడే ఓ మహత్తర పోరాట దినమని అవగాహన

సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మేడే స్ఫూర్తిదాయం' అనే అంశంపై సంస్థ సీనియర్ సభ్యులు సోమవారం చర్చించారు. ఈ సందర్భంగా కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ 8గంటల పని దినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు అని పేర్కొన్నారు. కార్మికుల, సంఘాల ప్రాధాన్యత తగ్గిపోవటం విచారించాల్సిన విషయమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త ఇ.చంద్రయ్య, సింగరయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మానవత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో :** మానవత స్వచ్ఛంధ సంస్థ నిరంతరం కార్మిక హక్కులు, అభివృద్ధి

కోసం పోరాడుతోందని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి వెల్లడించారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవత స్వచ్ఛం సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ నగర అధ్యక్షులు నల్లమోతు రామారావుతో కలిసి సోమారం స్థానిక గుంటూరు కృష్ణ నగర్‌లో పని చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు కోట మాల్యాద్రి అందజేశారు. అనంతరం మాల్యాద్రి మాట్లాడుతూ కార్మికులందరూ సమైక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నల్లమోతు రామారావు మేడే ప్రాముఖ్యతను కార్మికులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాప్రస్థానం కార్యదర్శి వల్లూరి తాండవకృష్ణ, లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు లాల్ వజీర్, మానవత ఉపాధ్యక్షులు పి.గురువారెడ్డి, జాయింట్ సెక్రటరీ సీహెచ్.శివాజీ, సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పి.చిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర-గుంటూరు :** దశాబ్దాలుగా కార్మికుల,



కర్షకుల శ్రమను దోచుకుంటూ వారిని ఓటు బ్యాంకుగానే చూస్తున్న రాజకీయ నేతల ఆటలు ఇక సాగవని, రక్తాన్ని చెమటగా మార్చి నిత్యం శ్రమించే కర్షకుల శ్రమను ఇంకెన్నాళ్లు దోచుకుంటారంటూ జనసేన పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నేరేళ్ళ సురేష్ మండిపడ్డారు. సోమవారం మే డే సందర్భంగా రాష్ట్ర రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ఎదుట కార్మికులతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హిమని సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హరి, సోమి శంకరరావు, అడపా మాణిక్యాలరావు, నరదాసు ప్రసాద్, చింతా రాజు, ఆనంద్ సాగర్, బండారు రవీంద్ర, పాములూరి కోటి, నాగేంద్ర సింగ్, బందెల నవీన్, సుంకే శ్రీను, బాషా తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గిరాలలో:** మండల కేంద్రమైన దుగ్గిరాలలో సోమవారం మేడే వేడుకలు

ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. రేవేంద్రపాడు గ్రామంలో మూడు స్తంభాల సెంటర్లో బలుసుపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్న తిరుపతయ్య ఆధ్వర్యంలో జెండా వందనం చేసి కార్యక్రమం నిర్వహించారు. 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ దేశంలో కార్మికులు చేత వెట్టిచాకిరి చేపిస్తున్న నేపథ్యంలో కార్మికులు శ్రామికులందరూ రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేసి ప్రాణ త్యాగాల నేపథ్యంలోనే ఈ మేడే వేడుకలను నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, నాగళ్ళ వెంకట్రావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, సయ్యద్ కరిముల్లా, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, జవ్వాది సాంబశివరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లిలో:** ఎనిమిది గంటల పనిదినాల కోసం చికాగో

నగరంలో ఉవ్వెత్తున సాగిన ఉద్యమ ఫలితంగా ఉద్భవించినదే మేడే దినోత్సవం అని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. సోమవారం తాడేపల్లి సీపీఐ కార్యాలయంపైన ఏఐటీయూసీ జెండాను సీపీఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నాయకులు మునగాల రామారావు జండాను ఆవిష్కరించారు. అలాగే గేటు సెంటర్లో సీపీఐ సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి జండాను ఆవిష్కరించారు. నెహ్రూ బొమ్మ సెంటర్‌లో తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి ముసునూర్ సుహాస్ జండాను ఆవిష్కరించారు. పలు ప్రాంతల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, దొంత కోటేశ్వరరావు, కళ్ళం శ్రీనివాస్ రెడ్డి, శీలం అనిల్, శీలం శ్యామ్, శీలం లక్ష్మణ, చలువాది గౌరీ, చలువాది క్రాంతి, లంకే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

తాడేపల్లి పట్టణ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంటీఎంసీ డీసీపీ మహాలక్ష్మి దొర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోలపల్లి శ్రీనివాసరావు, శ్యామ్, దాసు, మస్తాన్ వలి, బందగీ, నాసర్ వలి, సిహెచ్ బిక్షాలరావు, నర్సింహారావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

**టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో:** కార్మికులకు బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం జరిపిన పోరాటాల్లో ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మేడే పర్వదినం అని మంగళగిరి నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కేటీపీ ప్రసాద్ అన్నారు. సోమవారం తాడేపల్లి స్థానిక టీడీపీ కార్యాలయం ఎదుట నులకపేట టీఎన్‌టీయసీ స్థూపం వద్ద మేడే దినోత్సవంను పురస్కరించుకుని టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పూడి రమణ, జాన్ బాబు, తోటకూర వెంకన్న, చందోలు కిరణ్, వేముల ఇస్సాకు, మండవ గోపాలరావు, అద్దంకి మురళి, కంభం సాయి చంద్, పల్లపాటి శ్రీనివాసరావు, కంచర్ల శివప్రసాద్, సైదా, తిరుపతిరావు, కటారి హరికృష్ణ, శివయ్య, అబ్రహం, ఉప్పు ఏసుబాబు, దర్శి దుర్గారావు, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు

## లింగారావు కుటుంబ సభ్యులకు పరామర్శ

**విశాలాంధ్ర-ఫిరంగిపురం:** మండల కేంద్రమైన ఫిరంగిపురం అల్లంవారిపాలానికి చెందిన వైసీపీ నాయకుడు కొమ్మా లింగారావుకు గత

నెల 21న మాతృవియోగం కలిగింది. సోమవారం లింగారావు నివాసం వద్ద తన తల్లి కీ.శే.కొమ్మా సామ్రాజ్యం వర్ధంతి వేడుకలో పల్నాడు జిల్లా ఎమ్మెల్సీ, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మర్రి రాజశేఖర్, వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు, స్థానిక వైకాపా నాయకులు కలిసి సామ్రాజ్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. లింగారావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, మండల వైసీపీ నాయకులు మార్పుల శివరామిరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్పందనకు 29 ఫిర్యాదులు

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 29 ఫిర్యాదులు అందాయని, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్ ఆదేశించారు. స్పందనకు అందే ఫిర్యాదుల పై విభాగాధిపతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, No. **JC703588K**, Rank: Sub, Name: **Bhaskar Reddy Chegireddy,** S/o. Guruva Reddy Chegireddy, Resident of D.No.18-34, Lakshminarasimhapuram, Venngalayapalem, Guntur District - 522005, A.P., have changed my daughter's name from **JANVITA** to **CHEGIREDDY JANVITA** as per Aadhar and Study Certificates.

## రేపటి నిరసనను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-మంగళగిరి:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 3వ తేదీన మంగళగిరి అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంగళగిరి సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపేంతవరకు నిరసన కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని

సత్యనారాయణ అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం, కాంగ్రెస్, పార్టీలకు అనుబంధ సంఘాలైన, ఏఐటీయూసీ, సిఐటియు, టిఎన్టియుసి, ఐఫ్‌టీఏ కలుపుకొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున మిత్రపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల కాశయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు, సింహాద్రి రామారావు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

**తాడికొండ :** ఏఐటీయూసీ, సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం వాడవాడలా మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. తాడికొండ మార్కెట్ యార్డ్ ఆవరణలో,

పంచాయతీ కార్యాలయం అడ్డరోడ్డు ఆటో వర్కర్స్ యూనియన్, అలాగే జొన్నలగడ్డ రోడ్డు ఆటో వర్కర్స్ యూనియన్, పొన్నెకల్లు పంచాయతీ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద, సీపీఐ కార్యాలయం, ఉర్దూ స్కూలు, గరికపాడు గ్రామాలలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ నినాదాలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తప్పుపట్టారు. పలుచోట్ల సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకర్ రావు, ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు, కార్మిక సంఘ నాయకులు షేక్ నాగుల్ మీరా, రామినేని రామారావు, కోట రత్నకుమారి, కె.సుజాత, చింతల భాస్కరరావు, పాలడుగు మోజెస్, వెంకటేశ్వరరావు, నూతక్కి రామయ్య, షేక్ మాబుదా, దాసు, కలవకొలను సాంబయ్య, జాల మరియదాసు, బండి సాంబయ్య పాల్గొన్నారు.

**పొన్నూరులో:** ఎనిమిది గంటల పనిదినం కోసం జరిపిన మహత్తర పోరాటం మే డే అని ఏఐటీయూసీ

నియోజకవర్గం అధ్యక్షులు ఆరేటి రామారావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో ఆటో స్టాండు వద్ద ఆటో కార్మికులు ఏర్పాటు చేసిన మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీ మార్కెట్ సెంటర్, షరాఫ్ బజార్, తెలగపాలెం(బైపాస్) బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ అనంతరం ఎస్‌పీపీ రోడ్డు ఓవర్ బ్రిడ్జి మీదుగా అమెరికన్ హాస్పిటల్ వరకు చేరింది. పొన్నూరు పట్టణములో ఆర్టీసీ, ఆటో యూనియన్, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, రైల్వే స్టేషన్ వద్ద సీపీఐ, ఏఐటీయూసీ జెండాలు ఎగురవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు షేక్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు పగడాల వెంకటేశ్వర్లు, గుంటూరు ఏడుకొండలు, సూరి బాబు, కిరణ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్, మరియదాస్, ఆంజనేయులు, సురేష్, శరత్, ప్లంబర్స్ యూనియన్ అధ్యక్షులు సుధీర్ బాబు, సుబ్బారావు, నభి, బ్రహ్మం, అచ్చయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు మిక్కిలి బాబు రావు, వెంకయ్య, వెంకటేష్, నాగరాజు, రత్న బాబు, అచ్చయ్యా, నరేంద్ర, రాంబాబు, ప్రజా నాట్యమండలి కళాకారులు కామేశ్వరరావు, రహీం, దేవరకొండ శ్రీనివాస్, జంపని గోవిందరాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరిలో:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మంగళగిరి సీపీఐ కార్యాలయం దగ్గర జెండాలను మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్న తిరుపతయ్య,

సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య ఆవిష్కరించారు. కార్మికుల కష్టాన్ని దోచుకునే పెత్తందార్లపై ప్రపంచంలో ఉన్న కార్మికులంతా ఏకమై పెత్తందారి వ్యవస్థపై తిరుగుబాటు చేసి విజయం సాధించి జరుపుకునే కార్మికుల పండుగ మేడే అన్నారు. అలాగే ద్వారకా నగర్ నాలుగో వార్డులో, మంగళగిరి నగరపాలక సంస్థలోని మున్సిపల్ వర్కర్స్ యూనియన్, నిడమర్రు ఆటో స్టాండ్ పాత బస్టాండ్ ఆటో స్టాండ్, నంబూరు, కంతేరు, ఆటో స్టాండ్ దగ్గర, ఎయిమ్స్ ఆటో స్టాండ్, చిన్నకాకాని ఎన్నారై ఆటో స్టాండ్ చిన్న కాకాని పంచాయతీ, ఏఐటీయూసీ కార్మికుల కార్యాలయం వద్ద, చిన్నకాకాని సీపీఐ కార్యాలయం వద్ద కనక తప్పట్లతో ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు సెంటర్లో, నూతక్కి సెంటర్లో, పాత మంగళగిరి, ఇందిరా నగర్ శాఖలలో హుస్సేన్ కట్ట, రిక్షా వర్కర్స్, పెదవడ్లపూడి, రేవేంద్రపాడు జెండాలను ఆవిష్కరించి స్వీట్స్ పంచిపెట్టారు. జెండాలు ఆవిష్కరించిన వారిలో జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, అన్నవరపు ప్రభాకర్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గండికోట దుర్గారావు, పంతగాని మరియదాసు, ఈశ్వరరావు, కటారి జేసుదాసు, గజవల్లి వెంకటకృష్ణ, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, జుర్రు శంకర్రావు, గోహర్ జానీ, జావ్వది సాంబశివరావు, శ్రీనివాసరావు, బొర్రా మల్లికార్జునరావు, పేరుబోయిన ముక్కంటి, తోట సుబ్బారావు, వెంకటేశ్వరరావు, సందుపట్ల భూపతి, మోదుగుల శ్రీనివాసరావు, ఉడత శ్రీనివాసరావు, షేక్ మదీనా, సుభాని, ఎస్‌కే జానీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**పెదకాకానిలో:** మండల కేంద్రమైన పెదకాకానిలో సీపీఐ ఆధ్వర్యంలో 137వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిం

చారు. పెదకాకాని, వెనిగండ్ల, ఆటోనగర్‌లలో సీపీఐ, ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈ కార్యక్రమానికి పాటిబండ్ల డేవిడ్ రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడారు. అగ్రిగోల్డ్ గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టిన్, మండల మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, గోపి, సుబ్బారావు, నారా ప్రసాద్, దర్శి లింగారావు, ఈశ్వరరావు, కోటిపల్లి వేణు, గురువారెడ్డి వీరయ్య, వెంకటప్ప రెడ్డి, బాసీదు తదితరులు పాల్గొన్నారు.

నోట్: ఈ వార్తను ప్రచురించగలరు.

## జిల్లా గర్వించదగ్గ విద్యావేత్త కన్నా మాస్టర్

**విశాలాంధ్ర-గుంటూరు :** పేద బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధికి ఐదు దశాబ్దాల పాటు తన జీవితాన్ని అంకితం చేసిన విశిష్ట విద్యావేత్త డాక్టర్ కన్నా మాస్టర్ అని నగర

మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ ద్వారా కన్నా మాస్టర్ 'విద్య బోధన ప్రాధాన్యత' మీద చేసిన పరిశోధనకు గాను 'డాక్టరేట్' వచ్చిన సందర్భంగా గుంటూరు తూర్పు శాసనసభ్యులు షేక్ మహమ్మద్ ముస్తఫా, శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు, డొక్కా మాణిక్య వరప్రసాద్, చంద్రగిరి ఏసురత్నంలు సోమవారం స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కన్నా మాస్టర్ రాజేశ్వరి దేవి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర రావు, ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్రబోయిన ప్రమాణస్వీకారం

**విశాలాంధ్ర-పొన్నూరు :** మండలంలోని ఉప్పరపాలెం భారతీ నగర్ నూతనంగా సొసైటీ ప్రెసిడెంట్‌గా నియమించిన నిద్రపోయిన చిన్న వెంకటస్వామి సోమవారం సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మహోత్సవానికి విశిష్ట అతిథులుగా పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, టీటీడీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాడిశెట్టి మురళి హాజరయ్యారు. ముద్రబోయిన చిన్న వెంకటస్వామి ప్రమాణ స్వీకారం అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సొసైటీల ద్వారా రైతులు పొందుతున్న మేలును, వారు పొందుతున్న లబ్ధి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేయగలుగుతున్న లబ్ధిని గూర్చి వివరించారు. నూతన సొసైటీ అధ్యక్షులను తమ గ్రామ లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించి వారికి తగు లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పొన్నూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం మైనారిటీ సభ్యులు షేక్ సైఫుల్ల, ఉప్పరపాలెం గ్రామ సర్పంచ్ ముద్రబోయిన తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర పల్నాడు జిల్లా

**విశాలాంధ్ర-సత్తెనపల్లి:** పట్టణంలో సోమవారం సిపిఐ-ఎఐటీయుసి ఆధ్వర్యంలో "మేడే" ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సత్తెనపల్లి ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద ఎపియస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జెండాను సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఎఐటీయుసి సత్తెనపల్లి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు, న్యాయవాది, నరిశేటి వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఎపియస్ఆర్టీసి హైయ్యర్ బస్ డ్రైవర్స్అండ్‌వర్కర్స్ యూనియన్ పతాకాన్ని ఎఐటీయుసి సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయా, పిడబ్ల్యూడీ వర్క్ షాప్ అండ్‌కెనాల్స్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ వద్ద ఎఐటీయుసి పతాకాన్ని ఎపియస్టీఓస్ సత్తెనపల్లి తాలూకా ప్రధాన కార్యదర్శి కె.నరశింహరావు, ఎపి ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (అమరావతి బస్ పాయింట్ వద్ద) ఎఐటీయుసి సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు కంభాల శ్రీనివాస్, సిపిఐ కార్యాలయం వద్ద కట్టా శంకర్రావు తదితరులు పతాకాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.ఎం.సుభాని, న్యాయవాది, పూజల వెంకట కోటయ్య, ఎఐటీయుసి సత్తెనపల్లి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.ఆర్.మస్తాన్, ఇసిరెడ్డి అంజిరెడ్డి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు, పి.రమణారెడ్డి, కిరణ్, యల్లమంద, నూరభాషా కరీం సాహెబ్, భాస్కర్, మస్తాన్ వలి, ఎపిఆటోడ్రైవర్స్అండ్‌వర్కర్స్ యూనియన్ నాయకులు డి.బాబు, మరియదాసు, కె.జాన్ పాల్, కిరణ్, మాబు, మక్కెన నాగేష్, క్రిష్ణ, గార్లపాడు ఆటోపాయింట్ అధ్యక్షుడు, జొన్నలగడ్డ నాగయ్య, పిడబ్ల్యూడీ వర్కర్స్ అండ్ కెనాల్స్ యూనియన్ నాయకులు పి.వీరబాబు, శంకర్రావు, ఎఐవైఎఫ్ నేత కంభాల ఆనంద్, పోతూరి రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

**యడ్లపాడు:** బోయపాలెం గ్రామంలో సోమవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్మిక జండాను ఎగురవేశారు. ఏఐటీయూసీ చిలకలూరిపేట ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సుబాని, ఏఐవైఎఫ్ ఏరియా నాయకుడు షేక్ సుబాని, సీపీఐ ఏరియా పార్టీ కౌన్సిల్ సభ్యురాలు షేక్ హాబీబున్, షేక్ నాగుల, దరియా, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పిడుగురాళ్ల:** సిపిఐ పిడుగురాళ్ల పట్టణ సెక్రటరీ డాక్టర్ జై కృష్ణ నాయక్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు అక్కినపల్లి బాలయ్య, పిడుగురాళ్ల పట్టణం మహిళా సమాఖ్య నాయకురాలు పి సుజాత, సిపిఐ పట్టణ సీనియర్ నాయకులు ఎలగాల వెంకటేశ్వర్లు, సిపిఐ పార్టీ నాయకులు కరీముల్లా, వీరయ్య, నాగరాణి లక్ష్మి తదితరులు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిచారు.

**నకరికల్లు :** మండలంలో మే డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కారంపూడి జంక్షన్‌లో ఆటో పాయింట్ దగ్గర జెండార ఎగురవేయడం జరిగింది. అలాగే నకరికల్లు మండలంలోని జిల్లాపేట తండాలో సీపీఎం పార్టీ జెండాను ఎగురవేశారు. చేజర్ల గ్రామంలోని నాలుగు సెంటర్లలో మూడు సిపిఎం జెండాలను, వ్యవసాయ కార్మిక జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు గోదా వెంకటరమణ, ఇనుముక్కుల యాకోబు, యామగిరి మున్నేరు, సిపిఎం పార్టీ ఈవూరి లక్ష్మారెడ్డి, రైతు సంఘం గాడిదమల్ల వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, జవహర్, అప్పిరెడ్డి, రామాంజి నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం బండి ఆంజనేయులు గుంజ ఏడుకొండలు, షర్టు కోటేశ్వరరావు, జవహర్, ఆటో యూనియన్ కాకర్ల కోటేశ్వరరావు, వల్లెపు నరేంద్ర, కొండా నాయక్, ఈవూరి కుమారి, దుర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

**కారంపూడి:** మండలంలో కార్మిక, కర్షక ప్రజానీకం మే డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా బస్టాండ్ సెంటర్, ఆదినారాయణ కాలనీలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో జక్కంపూడి పద్మ పోతురాజుగుట్ట, బస్టాండ్ సెంటర్‌లో ఎర్ర జెండాను ఆవిష్కరించారు.

**పెదకూరపాడు :** ప్రపంచ కార్మిక వర్గానికి చిరస్మరణీయమైన రోజు మే డే అని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. నియోజవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సోమవారం 137వ మేడే ఉత్సవాలు సీపీఐ, ఏఐటీయూసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు టి.పేతురు, రత్నబాబు, తేల ప్రసాద్, సీపీఐ నాయకులు సుధాకర్, రాజేష్, నాగేశ్వరరావు, రతన్ రాజు, హమాలీ నాయకులు ఏడుకొండలు, శేఖర్, రాజేష్, అంకమయ్య, మరియదాసు తదితరులు పాల్గొన్నారు. పెదకూరపాడు బస్టాండ్ సెంటర్లో హమాలీలు గొడౌన్ గ్యాస్ కంపెనీలో సీపీఐ, ఏఐటీయూసీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాచర్ల:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు సోమవారం పట్టణంలో సిపిఐ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి అనంతరం పార్క్ సెంటర్లో సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నై ఆధ్వర్యంలో కార్మికులకు పులిహార బజ్జి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి సహాయ కార్యదర్శి బత్తుల కొండలు, కాలా శివయ్య, రంగస్వామి, చిన్న రామయోగి, లక్ష్మయ్య, అమరయ్య, మంగయ్య, గరటారావు, ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము కిషోర్, రాజశేఖర్, జబ్బార్, ఎక్స్ మాస్ జాన్, రత్యా నాయక్, షేక్ శిలార్, పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య, మౌలాలి, వెంకటస్వామి, కోటేశ్వరరావు, శ్రీను, అంజి, వెంకటేశ్వర్లు, శ్రీను, తిమ్మరాజు, రామదాసు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువ రైతు ఆత్మహత్య

**విశాలాంధ్ర-కారంపూడి:** మండలంలోని గాదెవారిపల్లె గ్రామానికిచెందిన కూరాకుల ప్రసాదు(40) అనే యువ రైతు సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. తనకు ఉన్న ఒక ఎకరం పొలానికి తోడు మరికొంత పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసాడు. కొంత కాలంగా పంటలు పండక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు అధికమైయాయి. దీంతో గత్యంత్రం లేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రసాద్ భార్య మృతి చెందింది. వీరికి ఒక బాలుడు ఉన్నాడు.

## తిరునాళ్ళ మహోత్సవానికి విరాళం

**విశాలాంధ్ర-చిలకలూరిపేట :** చిలకలూరిపేట పట్టణంలోని కొమరవల్లిపాడు పాటి మీద వేంచేసి యున్న శ్రీ అంకమ్మ తల్లి పోతురాజు స్వామి వార్ల 22వ తిరణాళ మహోత్సవానికి ఈ ఏడాది కూడా ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు రూ.2 లక్షల విరాళం అందజేశారు.సోమవారం ఈ నగదును తిరునాళ్ల మహోత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.

# జిల్లాలో రెపరెపలాడిన అరుణ పతాకం

**విశాలాంధ్ర-నరసరావుపేట:** కార్మికులంతా సంఘటితమై పోరాడి హక్కులను సాధించుకోవాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో మేడే వేడుకను ఘనంగా నిర్వహించారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్మికుల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయాల వద్ద అరుణపతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో కష్టించి పనిచేసే కార్మికులు, ఉద్యోగులు కష్టజీవులు 'మే దే' వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారన్నారు. ప్రపంచంలో కార్మిక శక్తిని మించిన శక్తి మరొకటి లేదని ఆయా దేశాల సంపద సృష్టిలో కార్మికుల నైపుణ్యం శ్రమ శక్తి ముఖ్యమైనదని వారన్నారు. పెట్టుబడిదారీ వర్గాలు కార్మి కుల హక్కులను కాలరాయటానికి చూస్తున్నాయని ముఖ్యంగా దేశంలో నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. అనంతరం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు

### ఘనంగా మేడే వేడుకలు

ర్యాలీ నిర్వహించారు. అనేక ప్రాంతాలలో ఎఐటీయుసి అరుణ పతాకాలను ఆవిష్కరించారు. సీపీఐ ఎఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, జిల్లా నాయకురాలు జె,హెల్డా ఫ్లారెన్స్, సీపీఐ నాయకులు హర్ష, షేక్ చిన్న జాన్ సైదా, యు.రాజు, పడాల కోటేశ్వరరావు, మహిళ నాయకురాలు ఎస్ దేవి, ఆర్టీసీ నాయకులు ముప్పాళ్ళ కోటేశ్వరావు, జి టి రావు, జానీ, ఏఐటీయూసీ నాయకులు ఎస్.గౌసు, నాగేశ్వరావు, బాబు, వెంకయ్య, పెద్దబ్బాయి, అంకమ్మ రావు, అరుణ్ బాబు, సాంసంన్, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, దత్తు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేటలో :** కుల, మతాలు, ప్రాంతాలు, దేశాలు, ఖండాలకు అతీతంగా కార్మిక వర్గం జరుపుకునే పండుగ, దీక్షాదినమే మేడే అని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను సీపీఐ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్, సివిల్ సప్లైస్ ముఠా వర్కర్స్ యూనియన్, నేతాజీ ఆటో వర్కర్స్ యూనియన్, స్వతంత్ర మైదానం టైలర్స్ వర్కర్స్ యూనియన్, చలివేంద్రబజార్ ముఠా వర్కర్స్ యూనియన్, ఐరన్, సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, మహిళ సమాఖ్య, ఆర్టీసీ హమాలీ వర్కర్స్ యూనియన్, గ్రంథాలయ బజారు ముఠావర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ కార్యాలయంపైన, ఎదుట, మున్సిపల్ కార్యాలయం ఎదుట, గాంధీపార్కు ఎదుట సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అరుణ పతాకాలను ఎగురవేశారు. సీపీఐ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీలో కార్మికులు కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు పేలూరి రామారావు, మహిళ సమాఖ్య నాయకులు బోడెపుడి లలిత, శివలిలా, తోట నరసమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తుబాటి సుభాని మేస్త్రి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.చిన యోగయ్య, చెంచయ్య, జయరావు, నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, జి.భగత్ సింగ్, చౌటుపల్లి నాగేశ్వరరావు, బొంతా భగత్ సింగ్, లక్షాధికారి, కందిమళ్ల వెంకటేశ్వర్లు, ముసాబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**వినుకొండ:** ప్రపంచంలో కార్మిక శక్తిని మించింది మరొకటి లేదని ఏ సంపదనైనా వస్తువునైన సృష్టించగల నైపుణ్యము శక్తి కలిగిన కార్మికులు మనదేశంలో కోటాను కోట్ల మంది ఉన్నారని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్‌లో మేడే సందర్భంగా అరుణ పతాక ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆది నుంచి కార్మికుడు తన రక్తాన్ని చెమటగా మలచి అనేక ప్రజావసరాలైన ఇంజనులు తయారు చేయుట రైళ్లు విమానాలు బస్సులు మోటారు వాహనాలు రోడ్లు, నౌకలు, నిత్యం ప్రజలు వాడుకునే గృహోపకరణాలు సైతం మానవ శక్తి నిర్మితలేనని శక్తి వంచన లేకుండా ప్రజా శ్రేయస్సు కోసం కుటుంబ వ్యవస్థలు నివసించుటకు ఆకాశ హర్మ్యాలు సైతం నిర్మిస్తున్న మనిషి తన కష్టానికి తగ్గ ఫలితాన్ని నేటికీ సాధించలేక పోరుబాట ఎంచుకొంటూ ఎర్రజెండా నీడలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్నారని అన్నారు. చికాగో నగరంలో ఆనాడు ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి అసువులు బాసి సాధించిన ఆనాటి అమర వీరులు నేటి కార్మిక లోకానికి ఆదర్శ మూర్తులుగా నేటికీ మిగిలిపోయారని ఈ రోజున వారిని స్మరించుకుంటూ మేడే ఘన చరిత్రను వివరిస్తూ కార్మికులను ఐక్యం చేసేందుకు ఈ వేదికలు అందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ సీనియర్ నాయకులు పటాన్ లాల్ ఖాన్, బూదాల చిన్న,మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, సీనియర్ నాయకులు యార్లగడ్డ ఆజాద్, షేక్ కిషోర్, పేరు పోగు మార్కు, కొండలు, కె.మల్లికార్జున, యూనిస్, సాంబయ్య, షేక్ మస్తాన్, ముఠా కార్మిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మన్నేపల్లి, కొండలు, అంజిరెడ్డి, ఆటో కార్మికులు ఫ్రాన్సిస్, మోజెస్, నారాయణ, కొండలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో ముఠా కార్మికుల ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఆర్టీసీ కార్మికులు మెడికల్ ఎంప్లాయిస్ మున్సిపల్ కార్మికులు వివిధ ప్రాంతాలలో వారి వారి యూనియన్లు ఉన్న ప్రదేశాలలో 100 జెండాలు పైబడి ఆవిష్కరించారు పట్టణంలో ఆటో కార్మికుల ర్యాలీ నిర్వహించారు. వినుకొండ నియోజకవర్గ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఏ.బి.యం. కాంపౌండ్ ఆవరణలో యూనియన్ ఆఫీసు నందు మేడే ఉత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ సంద్రపాటి సైదా పాల్గొని జండా ఆవిష్కరణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏ.బి.యం. కాంపౌండ్ నందు జెండా ఆవిష్కరణ మరియు ఏనుగుపాలెం రోడ్డు నందు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తాపీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బత్తుల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ కంద. లక్ష్మీనారాయణ, సెక్రటరీ మోతాదు. మస్తాన్, జాయింట్ సెక్రెటరీ కారుమంచి. బుజ్జి, ట్రెజరర్ కారుమంచి. మీరావాలి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేట :** మే డే స్ఫూర్తితో భారతదేశంలో కార్మిక పోరాటాలకు పదును పెట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు చెరుకుపల్లి నిర్మల అన్నారు. మే డే సందర్భంగా సోమవారం చిలకలూరిపేట పట్టణంలో జాగుపాలెంలో పార్టీ శాఖల సభ్యులతో పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సుభాని, సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు సౌటుపల్లి నాగేశ్వరరావు, ఏరియా పార్టీ కౌన్సిల్ సభ్యులు సీఆర్ సృజన్, నాయకులు భారతి, పోలయ్య, పొన్నూరు శ్రీను, వేంకటేశ్వరమ్మా, ముత్యాలు, హనుమంతరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

**రెంటచింతల:** మండల పరిధిలోని రెంటచింతల, మంచికల్లు, పాలువాయి, జెట్టిపాలెం నందు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెట్టిపాలెం మెయిన్ సెంటర్ నందు ఉన్న సీపీఐ జెండాని సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు, గురజాల పట్టణ కార్యదర్శి పిచ్చయ్య, శామ్యూల్ జాన్, మామిడి లాజర్, ఏలూరి నాగార్జున, చేపూరి శ్రీనివాసరావు, దేరంగుల శ్రీనివాసరావు, తమ్మిశెట్టి లక్ష్మయ్య, దేరంగుల శివ, తమ్మిశెట్టి నాగరాజు, తమ్మిశెట్టి గురువులు తదితరులు పాల్గొన్నారు.

**దుర్గి:** మండల కేంద్రమైన దుర్గిలో సోమవారం 137వ మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఏఐటీయూసీ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకులు చిట్టిప్రోలు ఆంజనేయులు ఆవిష్కరించారు. వర్ధిలాలి ప్రపంచ కార్మికుల దినోత్సవం, ప్రపంచ కార్మికులారా ఏకంకండి నినాదాలు చేశారు. అనంతరం కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావుకు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పండ్లు పంపిణీ చేశారు.

**పోలేపల్లి శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు**

మండల పరిధిలోని పోలేపల్లిలో సోమవారం సీపీఐ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో సీపీఐ మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేశారు. ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల ఏడుకొండలు అరుణ పతాక గీతాలను ఆలపించారు. పోలేపల్లి ఆటో యూనియన్ సభ్యులు మేడే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాచర్ల పట్టణ కార్యదర్శి మిద్దేపోగు బాబూరావు, దుర్గి మండల కార్యదర్శి కాలా శివయ్య, సహాయ కార్యదర్శి చిట్టిప్రోలు అమరేశ్వరావు, దుర్గి పట్టణ కార్యదర్శి మారుగొండ్ల అమ్మోరయ్య, కాసుల లక్ష్మీ నారాయణ, కాసుల శేషయ్య, వేముల గరటయ్య, కొణతం దావీదు, మానుపాటి మధు,బత్తుల వీర్ల వెంకయ్య, మారెళ్ళ శ్రీనివాసరెడ్డి, దర్శినాల పెద్ద సైదులు, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మిరియాల గ్రామ వీఆర్ఏ మృతి

**విశాలాంధ్ర-కారంపూడి:** మండలంలోని మిరియాల గ్రామ శాశ్వత గ్రామ రెవిన్యూ సహాయకుడిగా పనిచేస్తున్న కందుకూరి దానయ్య అనారోగ్య కారణముల వలన మృతి చెందాడు. సోమవారం తహసీల్దారు శ్రీనివాస్, దానయ్య మృతదేహమునకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దానయ్య మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం వారి తరపున రూ.15వేలు రూపాయల ఆర్థిక సహాయం అందించడమైనది. ఈ కార్యక్రమంలో మిరియాల గ్రామ సర్పంచ్, గ్రామ రెవిన్యూ అధికారి పాల్గొన్నారు.

## కాసు వెంగళరెడ్డి వర్ధంతి

**విశాలాంధ్ర-నరసరావుపేట:** ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు సర్దార్ కాసు వెంగళరెడ్డి 43వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కాలేజ్ వద్ద వున్న వెంగళ రెడ్డి విగ్రహానికి ఏంఎల్ఏ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి, గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన మహిళకు ఆర్థిక భరోసా

**విశాలాంధ్ర-నాదెండ్ల :** బుక్కాపురం గ్రామానికి చెందిన కటారి శివ ఇటీవల పొలంలో పాముకాటుకు గురై నరసరావుపేట ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్‌నాయుడు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. రూ.25 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

**రొంపిచర్ల:** మండలంలో సిపిఐ, సిపియం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సిపిఐ ఆధ్వర్యంలో మండలంలో రొంపిచర్ల, వీరవట్నం, సంతగుడిపాడు, విప్పర్లపల్లి గ్రామాలలో మేడే వేడుకలు జరిగాయి. స్థానిక చెరువుకట్ట సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో అరుణ పతాకమును సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, వీరవట్నం గ్రామంలో జరిగిన మేడే వేడుకలలో అరుణపతాకమును సిపిఐ సీనియర్ నాయకులు శ్యామల వెంకటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన మేడే వేడుకలలో విఆర్ఎల సంఘం మండల నాయకులు మీరాహుస్సేన్ అరుణ పతాకమును ఆవిష్కరించారు. మండలంలో జరిగిన మేడే వేడుకలలో రైతు సంఘం సీనియర్ నాయకులు గెల్లి సుబ్బారెడ్డి, సిపిఐ మండల నాయకులు మన్నం ఆంజనేయులు, ముప్పూరి మధుసూదనరావు, పిడెం హుస్సేన్, శ్యామల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముప్పాళ్ల జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-ఈపూరు :** సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను సోమవారం సీపీఐ నాయకులు ఊట్ల రామారావు, సూరే అప్పారావు, చిలకా బత్తుని సత్యానందం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావుకు భగవంతుడి ఆశీస్సులు, ప్రజల అండదండలు ఉండాలని ఆయన నిండు నూరేళ్లు జీవించాలని ప్రజాసేవకే అంకితం కావాలని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన ఈపూరులో ముప్పాళ్ళ నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌ను కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్ రమణ, డీఎస్పీ మాస్టర్, సీపీఐ నాయకులు స్వరాజ్ బుజ్జి, దేవసహాయం, పరమేష్, సైదులు, సాయిరాం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**విశాలాంధ్ర-వినుకొండ:** వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని 11వ వార్డులో నూతనంగా డ్రైనేజీ నిర్మాణం కోసం మున్సిపల్ చైర్మన్ షేక్ షకిలా దస్తగిరి శంకుస్థాపన చేశారు. కమిషనర్ శ్రీనివాసులు, 11వ వార్డు కౌన్సిలర్ నీలిమ కొండల, ఏ ఈ ఈ చంద్రశేఖర్, వార్డు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-చిలకలూరిపేట:** పసుమర్రు గ్రామములో రోడ్డు ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ఆర్థిక సహాయం చేశారు. గత బుధవారం పసుమర్రు గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామ వాసులు ఒకరు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మరణించారు. నలుగురు గాయపడ్డారు. మరణించిన అట్లూరి వెంకటరత్నం కుటుం బానికి రూ.10 వేలు, గాయపడిన షేక్ గౌస్య, షేక్ బాజీ, షేక్ అమీనా, కాయల ధనలక్ష్మి లకు ఒక్కొక్కరికి రూ. 5వేలు, శస్త్ర చికిత్స చేపించుకున్న షేక్ సుభానికి రూ.10వేలు మొత్తం రూ.40వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జాన్ సైదా అందజేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, కారచోల విజయభాస్కరరెడ్డి, పోతవరం సర్పంచ్ భాషా, వైఎస్ కరిముల్లా, మీరావలి, తిరుపతయ్య, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, ఇమ్రాన్, మోసెస్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ఏపీవోగా పద్మజ బాధ్యతలు

**విశాలాంధ్ర-శావల్యాపురం:** స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మండల ఏపీవోగా టి.పద్మజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె అమరావతిలో విధులు నిర్వహిస్తూ సాధా రణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న రాజు పిడుగురాళ్ళకు బదిలీ అయ్యారు. కార్యాలయానికి వచ్చిన ఏపీవో పద్మజను ఉపాదిహామీ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య సమక్షంలో ఏపీవోగా పద్మజ విధులలో చేరారు. జేఈ సుధాకర్, టీఏ సుబ్బారావు, సీవో గుప్త, ఫీల్డ్అసిస్టెంట్లు పాల్గొన్నారు.

**అమరావతి:** మేడేను పురస్కరించుకుని అమరావతిలోని సీపీఐ కార్యాలయం వద్ద, బస్టాండ్ సెంటర్‌లో మేడే జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ ప్రసంగించారు. ఆయా కార్యక్రమాలలో సీపీఐ నాయకులు ఏ.రమేష్, గోపి, అంజి, కోటేశ్వరరావు, పి.మల్లేశ్వరరావు, సత్యమూర్తి, ఆంజనేయులు, వెంకటరావు, సాంసాన్, పూర్ణయ్య, చిన్న మల్ల కోటయ్య, గాలం సాంబశివరావు, రామయ్య, ఏసు, అంజి, కోటయ్య, మంత్రాలు తదితరులు పాల్గొన్నారు.

**గురజాలలో:** కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మంద పాటి నాగిరెడ్డి భవనంలోని సీపీఐ కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కార్మిక జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా జరుపుకునే కార్మికుల దినోత్సవాన్ని ప్రతి ఒక్క కార్మికుడు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కారంపూడి రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఎదురు కార్మిక జెండాను సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నపురెడ్డి పిచ్చయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, వివిధ కార్మిక సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

**బొల్లాపల్లిలో:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలు ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వ ర్యంలో సోమవారం బొల్లాపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు నాయకత్వంలో మండలంలోని బొల్లాపల్లి, కనుమల చెరువు, కంద్రిక, గుమ్మనంపాడు తదితర గ్రామాలలో ఎర్రజెండాలను ఆవిష్కరించి ఉత్సవాలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు సంఘటితమై హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. వెంకటేశ్వర్లు, దాశరథి, యోహాన్, యోగయ్య, నాసరయ్య, నరసయ్య, గాలయ్య, రూబిన్, కోటేష్, నాగుర్‌వలి, నాసరయ్య, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

**ఈపూరులో:** ఆనాడు చికాగో నగరంలో ప్రారంభమైన ఉద్యమ పోరాటం నేడు సుస్థిర ఎర్ర జెండాగా మారి పోరాటాలకు స్ఫూర్తి నింపిందని, మనకు అవసరమైన కార్మిక చట్టాలను తెచ్చి పెట్టిందని, కార్మికవర్గం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుతూ హక్కుల కోసం అడుగుతున్నారంటే అది కేవలం చికాగో మృతవీరుల త్యాగఫలితమేనని చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్ రమణ, డీఎస్పీ మాస్టర్ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో మేడే దినోత్సవం పురస్కరించుకుని సోమవారం జెండాను ఆవిష్కరించి అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ నాయకులు ఊట్ల రామారావు, సూరే అప్పారావు, సత్యానందంలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్ రమణ, డీఎస్పీ మాస్టర్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, సీపీఐ నాయకులు బుజ్జి, దేవసహాయం, కొప్పెర పరమేష్, సైదులు, సాయిరాం, స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



**పెదకూరపాడు రూరల్:** మండల కేంద్రమైన అచ్చంపేటలో సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వరరావు ప్రసంగించారు. అచ్చంపేట మండలం సిపిఐ కార్యదర్శి ఏ మధుబాబు, సంపంగుల ఏడుకొండలు, నాగేశ్వరరావు ప్రసాద్, జయన్న రైతు సంఘం నాయకులు కంచేటి పెద్దబ్బాయి, రాజు నరసయ్య తదితరులు పాల్గొని నియోజవర్గ పరిధిలోని వైకుంఠపురంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శరణ విజయ్ కుమార్, కారంపూడి చెన్నకేశవ, దేవయ్య, రాయప్ప పాల్గొని ఎర్రజెండా ఎగరేశారు.

**దాచేపల్లి:** నారాయణపురం సిపిఐ మండల కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నాయకులు వేముల వెంకటరెడ్డి జెండాను ఆవిష్కరించారు. సిపిఐ జెండాను కొమెర వెంకట్రావు, రామాపురంలో సిపిఐ అరుణ పతాకాన్ని సిపిఐ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి ఆవిష్కరించారు. ఇరికేపల్లి బోటుమీద ఆర్ మట్టయ్య, రంగారెడ్డి, ఆవిష్కరించగా దుర్గా సిమెంట్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఆకూరి వెంకటరెడ్డి, మందపాటి నాగిరెడ్డి కమ్యూనిటీ హాల్ వద్ద బుర్రి కృష్ణారెడ్డి, ఎడ్ల భాస్కర్ ఆవిష్కరించారు. కేసానపల్లి గ్రామంలో తెలనాకుల సత్యనారాయణ, నాగిరెడ్డి స్తూపం వద్ద సిపిఐ అరణ పతాకాన్ని ఆరే లింగారెడ్డి, ఏఐటీయూసీ జెండాని పత్రా ఆనందరావు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టి రామకృష్ణ, తంగేళ్ళ స్వామి, గంగారాం హెూలీ, ఎం సర్వయ్య, రాజశేఖర్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ఏలియా, కృష్ణమూర్తి, టి శ్రీరాములు, వెంకటరెడ్డి, వెంకటరావు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**వినుకొండ:** పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసులో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించినారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ. మారుతీ వరప్రసాదు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జెండా వందనం చేసి కార్మికుల హక్కుల గురించి అవి సాధించడంలో అసువులబాసిన కార్మికులు గురించి వివరించారు. తదుపరి ఏపీఎస్ ఆర్టీసీ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎస్. కె. ఖాజా మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఎంప్లాయిస్ యూనియన్ ఇప్పుడు పోరాడుతూనే ఉంటుందని తెలియజేస్తూ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో డిపో కార్యదర్శి పి. సాంబశివరావు, అధ్యక్షులుగా డి.జె విన్సెంట్, ట్రెజరర్ ఎస్. ఎస్. ఎన్ రెడ్డి, జోనల్ అసిస్టెంట్ సెక్రెటరి కే. హెచ్. బాబు , యమ్. బాబురావు , సి.సి.యస్ డెలిగేట్స్ జే. రాంబాబు, గణపవరం శ్రీనివాసరావు వి.సైదులు, శివా నాయక్ , కే రమేష్, పాపయ్య పాల్గొన్నారు.

**వినుకొండ:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉదయం ఆరు గంటల నుంచి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు "మే డే" ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల జెండాను సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను కార్మికుల ఐక్యత ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు బూదాల చిన్న, వందనం, సంపెంగుల రాజు, పచ్చి గోర్ల ఏసు, ఏసు పాదం, సంపెంగుల మోషే, కంచర్ల కోటేశ్వరరావు ఇశ్రాయేలు మార్తమ్మ నాగరాణి దేవమ్మ కొండమ్మ ఎక్కువ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల డిమాండ్ల నివేదిక తయారు చేయండి

**విశాలాంధ్ర-వెల్దుర్తి :** పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కుర్రి సాయి మార్కొండ రెడ్డి సోమవారం సందర్శించారు. ఎరువులు వచ్చే ఖరీఫ్ సీజన్లో ఎంతవరకు అవసరమవుతాయో నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను గద్దె దింపుదాం

- జిల్లావ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు
- రెపరెపలాడిన ఎర్రజెండా
- కార్మిక చట్టాల పరిరక్షణకు ఐక్య పోరాటాలు: నాయకుల పిలుపు

**విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :** కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మేడే స్ఫూర్తితో గద్దె దింపుదాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ కొల్లూరులో జరిగిన మేడే వేడుకల్లో జండా అవిష్కరించి కార్మికులకు పిలుపునిచ్చారు. జిల్లాలో 137వ మేడే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపు మేరకు సీపీఐ ఏఐటీయూసీ నాయకులు జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండాలు ఎగరవేసి వేడుకలను ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన మేడే వేడుకలో జండాలు ఆవిష్కరించి నాయకులు మాట్లాడుతూ 137 ఏళ్ళుగా కార్మికులు సాధించుకున్న చట్టాల పరిరక్షణతో ముందుకు సాగుతున్నారని 44 చట్టాలను కాపాడుకుంటూ, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలుపరచుకున్నారన్నారు . కర్షకులకు మూడు నల్ల చట్టాలను తెచ్చి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో అన్నదాతలను ఇబ్బందుల్లోకి పట్టిందని మండిపడ్డారు. ఏడాది పాటు రైతులు సమిష్టిగా పోరాటాలు చేసి చట్టాలను రద్దు చేయించిన ఘనత సాధించుకున్నారన్నారు. పోరాటాలతో, ప్రాణత్యాగాలతో రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికార బలంతో అణిచివేస్తున్నారని కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తెచ్చి రైతు హక్కులను హరిస్తున్నారన్నారు. అన్ని రకాల ధరలు పెంచి నిత్యావసర వస్తువులు పేద ప్రజలకు తినేందుకు ఏమి అందుబాటులో లేకుండా చేసి అందనంత దూరంలో పెంచారన్నారు. ముఖ్య మంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వేల కోట్ల మద్యం ఆదాయాన్ని సమకూర్చుకున్నాడని మద్యపాన నిషేద హామి మరిచారన్నారు. రాబోవు రోజుల్లో నరేంద్ర మోదీ, జగన్మోహన్ రెడ్డిలకు అధికారం నుండి గద్దె దింపడానికి కార్మిక కర్షక శక్తులను ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**కర్లపాలెంలో...** కర్లపాలెం మండల కేంద్రంలో యూరియా మూతా మేడే వేడుకలను పురస్కరించుకుని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా, నియోజకవర్గ అధ్యక్షులు సన్నమూరి శ్రీనివాసరావు, ఏమినేని నాగేశ్వరరావు, ముఠా కార్యవర్గ సభ్యులు సింహాద్రిశివయ్య, కాటూరి నాగశ్రీను, కేసన శివయ్య, కాటూరి శ్రీనివాసరావు, కాటూరి బాజీ తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం మండలం యాజలి సెంటర్లో రిక్షా కార్మికుల ఆద్వర్యంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, గుమ్మడి సుబ్బారావు, రావూరి శ్రీనివాసరావు ఉన్నారు.

కర్లపాలెం తహశీల్దారు కార్యాలయం వద్ద బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో తాపీ మేస్త్రీ యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ జలీల్‌ఖాన్, ప్రెసిడెంట్ పిట్టు కాసులరెడ్డి, షేక్ కరిముల్లా, సన్నమూరి శ్రీనివాసరావు ఉన్నారు.

గణపవరం పంచాయితీలో పంచాయితీ స్వీపర్స్ ఆద్వర్యంలో సెంటర్లో జెండా ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పేరలిలో మేడే జెండాను ఆవిష్కరించి కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు.

బాపట్ల పట్టణంలోని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యాలయం ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ముత్తిరెడ్డి శ్రీనివాసరావు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. రాజీవ్‌గాంధీ కాలనీ వద్ద ముత్తిరెడ్డి బాలనాయుడు స్మారక స్థూపం వద్ద ఏఐటీయూసీ జెండాను సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ ఆవిష్కరించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద , సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్యూల్, మామిడిబత్తుల అశోక్, పమిడిబోయిన రామాంజనేయులు, కంచర్ల ఏసురత్నం, మామిడిబత్తుల గణేశ్‌లు ఉన్నారు.

**కొరిశపాడులో...**

మండలంలోని మేదరమెట్ల పోలీస్ స్టేషన్ దగ్గర మేడే సందర్భంగా రిక్షా కార్మికులు ఆద్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో జిల్లా వ్యవసాయ కూలీ సంఘం కార్యదర్శి మొండ్రు ఆంజనేయులు ఎర్రజెండాను ఆవిష్కరించారు.

**సంతమాగులూరులో...**

మండలంలోని కొమ్మలపాడు, ఏల్చూరు, పుట్టవారిపాలెం గ్రామాలల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఏసోబు ఆధ్వర్యంలో మేడే జెండాలను ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి నాయకులు ముస్తఫా, ఖాదర్ బాషా, నక్క ఆంజనేయులు, మొగిలి వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బల్లికురవలో..**

కార్మికులకు కర్షకులకు నిరంతరం అండగా ఎర్రజెండా ఉంటుందని సిపిఐ మండల నాయకుడు నిమ్మల అప్పయ్య అన్నారు. సోమవారం మేడే సందర్భంగా బల్లికురవ నాలుగు రోడ్ల కూడలిలో ఏఐటియుసి జెండాను ఆవిష్కరించి అప్పయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కార్మికులను బానిసలుగా చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏఐటియుసి నాయకులు నాగబోయిన శివయ్య,ప్రసాదు,భాష కార్మికులు మనోజ్, రంజన్,దేవరాజ్ పాల్గొన్నారు

**అద్దంకి :** దేశ భవిష్యత్తు నిర్మాణంలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని ఏఐటియూసి అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు కెఎల్‌డి ప్రసాద్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఏఐటియూసి ఆధ్వర్యంలో అద్దంకి రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ అధ్యక్షులు చిలకా ఏసు మేడే జెండాను ఆవిష్కరించి కార్మికులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఉపాది కూలీల పనిదినాలను 200రోజులకు పెంచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అరిగల గురవయ్య,ఆకుల పిచ్చయ్య, మలాది వెంకట్రావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు కందుల వినయ్‌కుమార్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

**అద్దంకి ;** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని అద్దంకి స్ట్రీట్ వెండర్స్ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రామనగర్ వద్ద మేడే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు కెఎల్‌డి,ప్రసాద్,తోపుడు బండ్ల కార్మికులు తాళ్ళూరి కేశవరావు, కోటేశ్వరరావు, ఉమామహేశ్వరి, కనకమహాలక్ష్మి,మమత,సురేష్,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**విశాలాంధ్ర - రేపల్లె :** మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలకి సిద్ధం కావాలని ఎఐటియుసి రాష్ట్ర నాయకులు పి.నాగాంజనేయులు, సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ పిలుపునిచ్చారు. 137వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రేపల్లె పట్టణంలో పలు చోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమీషనర్ విజయసారధి ఎఐటియుసి జెండాను అవిష్కరించగా సివిల్ సప్లయీస్ గోడౌ వద్ద ఎఐటియుసి జెండాను సిపిఐ కార్యదర్శి బాలాజీ, సిపిఐ జెండాను హమాలీ వర్కర్స్ ముఠా మేస్త్రి బాబు ఎగురవేశారు. రింగ్ రోడ్డు సెంటర్లో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తులసి సాగర్, రైల్వే స్టేషన్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ జెండాను

రైల్వేస్టేషన్ ఎస్ఎస్, అంకమ్మ చెట్టు వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే జెండాలను పి.నాగాంజనేయులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ తెనాలి డివిజన్ నాయకురాలు డి. నాగ మల్లేశ్వరమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద జి. బాలాజీ, పెనుమూడి ఆటో స్టాండ్ వద్ద బాలాజీలు అరుణ పతాకాలను ఎగులవేశారు. తాపీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన జెండాను గొట్టుముక్కల శ్రీమన్నారాయణ అవిష్కరించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు, బాలాజీలు మాట్లాడుతూ కార్మికవర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాల్లో సవరణలు చేయడం ద్వారా కార్మికుల హక్కులను హరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మికలందరికీ కనీస వేతనాలు ఇవ్వాలని,ప్రభుత్వ రంగసంస్థలుని కాపుడుకోవటానికి కార్మికులు ఐక్యం ఉద్యమాలకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, డి. లక్ష్మి, వీరరాఘవయ్య, జి. శ్రీనివాసరావు, శివ శంకర్, యం. దుర్గారావు, గాలి దాసు జనార్ధనరావు, రామకృష్ణ, సమ్మెట శ్రీనివాసరావు, బుజ్జి, చిరంజీవి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, పోతురాజు, వసంతరావు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే అధికారుల పనితీరుకు నిదర్శనం

**విశాలాంధ్ర - మార్కాపురం :** మార్కాపురం స్పందన పిటిషన్లకు పరిష్కారమే అధికార యంత్రాంగ పనితీరుకు నిదర్శనమని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం మార్కాపురంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి స్పందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్. బాలమురళీకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ స్పందనలో అర్జీ ఇస్తే తమ సమస్య పరిష్కారమవుతుందన్న విశ్వాసం ప్రజల్లో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి దిశా నిర్దేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'స్పందన' కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా అన్ని నియోజకవర్గాలలో స్పందన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే ముందుగా మార్కాపురాన్ని ఎంపిక చేశామన్నారు.

## పుస్తక పఠనం ద్వారా పోటీ పరీక్షల్లో రాణించవచ్చు

**విశాలాంధ్ర-అద్దంకి :** పుస్తక పఠనం ద్వారా పోటీ పరీక్షల్లో రాణించవచ్చునని కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు విద్యార్థులకు సూచించారు. స్థానిక కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ప్రదర్శనను ప్రారంభించిన ప్రిన్సిపాల్ మోహనరావు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి గ్రంథాలయంలోని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం,మానసిక చైతన్యం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ అధ్యాపకులు డా,శివప్రసాద్,న్యాక్ కోఆర్డినేటర్ సాతులూరి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గుంజివారి ధనామూర్తమ్మ, అంకమ్మతల్లి కొలుపులు

**విశాలాంధ్ర-అద్దంకి :** ఈనెల 2నుంచి 8వతేది వరకు గుంజివారి ధనామూర్తమ్మ,అంకమ్మతల్లి కొలుపులు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ సభ్యులు తలిపారు. సోమవారం స్థానిక ఇందిరానగర్‌లో ఉన్న అంకమ్మతల్లి దేవాలయం నందు దేవాలయం కమిటీ సభ్యులు కొలుపులకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ ఈనెల 2న మంగళవారం దేవరకార్యక్రమాన్ని మొదలు పెట్టి 8 సోమవారం జలబిందుల ఊరేగింపు,అంబికంయోగం,దీనబండారంతో కొలుపుల జాతర ముగింపు ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గుంజి నాగేశ్వరరావు,గుంజి హనుమంతరావు,గుంజి ఏడుకొండలు,20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైవీ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-అద్దంకి :** టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి జన్మదినం సందర్భముగా సోమవారం స్థానిక భవానీ సెంటర్‌లో ఉన్న వైసీపీ పట్టణ అధ్యక్షులు కాకాని రాధా కృష్ణమూర్తి కార్యాలయంలో జన్మదిన కేక్‌ను శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్, దేసు పద్మేష్, వార్డు కౌన్సిలర్‌లు యేజెండ్ల నాగరాజు, గుంజి కోటేశ్వరరావు, కొత్తగొర్ల వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

## బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత

**విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం :** సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి చందోలు ఎస్ఐ రాజశేఖర్ తిరిగి అప్పగించారు. కారంచేడుకు చెందిన పీవీ సుబ్బారావు ఒందు నెలల క్రితం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ పోగొట్టుకున్నారు. దీంతో బాధితుడు ఆన్లైన్లో కేసు నమోదు చేయడంతో చందోలు ఎస్ఐ రాజశేఖర్ సెల్ ఫోన్ ఎక్కడ పోయిందో ట్రేస్ చేసి సెల్ ఫోన్‌ను కనుగొన్నారు. సోమవారం చందోలు పోలీసులు బాధితునికి సమాచారం అందించి సెల్ ఫోన్ అప్పగించినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా.. రోజులు దగ్గర పడ్డాయ్

- టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా మారి టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడంపై బాపట్ల టీడీపీ కేడర్ భగ్గుమంది. సూర్యలంక రోడ్‌పై తెదేపా శ్రేణులు బాపట్ల ఇంచార్జీ వేగేశన నేతృత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేయడంతో పోలీసులకు,తెదేపా శ్రేణులకు మధ్య ఉద్రిక్త నెలకొంది. సమన్వయంను పాటిస్తున్న తెదేపా ఇంచార్జీ వేగేశను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించగా సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.ఈసందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఏపి రాజకీయాలలో ఇంత అవినీతిని కలిగిన ముఖ్యమంత్రిని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలకు నిరసనలు వ్యక్తం చేసిన అక్రమ అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయని గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, యమ్.శివా,మాజీ ఎంపీపీ మానం విజేత,మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ప్రమిలారాణి, సలగల రాజశేఖర్, పల్లం సరోజని, బొట్టు కృష్ణ, కర్లపాలెం,పివి పాలెం మండల పార్టీ అధ్యక్షులు, ఏపూరి భూపతిరావు, శంకర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధం

**విశాలాంధ్ర - బాపట్ల రూరల్ :** మండలంలోని మూలపాలెం గ్రామానికి చెందిన రైతు మార్పు ఆనందరావు పొలంలో ఆదివారం అర్ధరాత్రి పిడుగులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఆనందరావుకు చెందిన 2.50 ఎకరాల వరి కుప్పపై పిడుగు పడటంతో పూర్తిగా కాలిపోయింది. రైతుకి సుమారు రూ. 2.5 లక్షలో నష్టం జరిగిందని తెలిపారు. రైతుకి చేతికి అంది వచ్చిన పంట కళ్ళముందే కాలి పోతుంటే భాధితుడు ఏమి చేయాలని నిస్సహాయ పరిస్థితిలో కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి బాధితునికి జరిగిన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రిక్షా కార్మికులకు కృష్ణచైతన్య ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - బాపట్ల రూరల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకుని జిల్లా బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షుడు, యువ పారిశ్రామికవేత్త కృష్ణ చైతన్య బాపట్ల రిక్షా కార్మికుల యూనియన్ వారు ఎర్పాటు చేసిన మేడే వేడుకలకు హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణ చైతన్య యూనియన్ కార్యవర్గానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ కార్మికులు అంత ఐక్యత కలిగి ఉండాలన్నారు. కార్మికులలో ఎవరికైనా ఇబ్బంది వస్తే తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని చైతన్య భరోసా ఇచ్చారు.

## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

**విశాలాంధ్ర - చీరాల :** అన్ని దానలలోకి అన్నదానం ఎంతో విశిష్టమైందని వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు మరింత మంది దాతలు ముందుకు వచ్చి అన్నదానానికి సహకరించాలని కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడి వలస దేవరాజు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా పేరాల శ్రీ భ్రమరాంబ సమేత పునుగు రామలింగ మహేశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గోలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాతలు టి వీ సుబ్బారావు ధర్మపత్ని సీతారావమ్మ కుమారుడు సాయి బాబు, 250 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ గోలి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి సోమవారం పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఉన్నామని, పేరాల శివాలయం నందు సోమవారం అన్నదాన కార్యక్రమం చేయదలచిన వారు ఆలయ కమిటీ సభ్యులు కలవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ,కమిటీ సభ్యులు సంక మురళీకృష్ణ ,బలగం చిట్టి అంకమ్మరావు ,గంజి గాంధీ,ఈవో కుమార్,భాను ప్రకాష్, రాంకుమార్,రాముడి,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థుల పరీక్ష ఫీజు కట్టించుకోవాలి

**విశాలాంధ్ర - రేపల్లె :** డిగ్రీ కళాశాల విద్యార్థుల పరీక్ష ఫీజులను కట్టించుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీ ఏబిఆర్ డిగ్రీ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్య, మనోజ్ మాట్లాడుతూ అటెండెన్స్ సరిపోలేదు అనే కారణంతో విద్యార్థుల వద్ద పరీక్ష ఫీజు కట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఫేస్ అటెండెన్స్‌ను తీసుకొస్తే కాలేజీలో మాత్రం ఎక్కడా లేనివిధంగా ప్రతి గంటకు మాన్యువల్ అటెండెన్స్ వేస్తూ మాన్యువల్ అటెండెన్స్‌ని పరిగణలోకి తీసుకుని క్లాస్ టీచర్ ఏది చెప్తే అది ప్రిన్సిపల్ వింటూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. 50 మంది విద్యార్థులకు పైగా ఫీజు కట్టించుకోకుండా నిలిపివేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరి కాదని అన్నారు. పరీక్ష ఫీజు కట్టించుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మల్లిఖార్జున రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రేపల్లె పట్టణ కార్యదర్శి సూర్య ప్రకాష్, నాయకులు సతీష్ కుమార్ వెంకటేష్ అమర్దీప్, విద్యార్థులు పాల్గొన్నారు

## మార్టూరులో ఘనంగా మేడే

**విశాలాంధ్ర - మార్టూరు :** 137వ మేడే సందర్భంగా సోమవారం మార్టూరులో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కమాలుద్దీన్ ఎర్రజెండాను ఎగురవేసి మేడే అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మహ్మద్ బాషా మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక, పారిశ్రామిక చట్టాలను రద్దుచేసి, 4 కార్మిక కోడ్‌లను తెచ్చారన్నారు. కేంద్రంలో అధికారం ఉన్న మోడీ ప్రభుత్వాన్ని గద్దించి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఆర్ డబ్ల్యూఓ కార్యదర్శి కామ్రేడ్ సుజాత, తస్లీమా నస్రీన్, అమూల్య, కుల నిర్మూలన ఉద్యమం నాయకులు రామారావు, జాన్ వెస్లీ, బెన్నీ, విజయ్, ఆంజినేయులు, టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజావలి, నజీర్, మస్తాన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

## ఉద్యమాల ద్వారానే హక్కుల సాధన

**విశాలాంధ్ర - చీరాల :** ఉద్యమాల ద్వారానే తమ హక్కులు సాధించుకోగలమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. సోమవారం మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేసే ఆలోచనలు ప్రభుత్వాలు మానుకోవాలని, గత రెండేళ్లుగా కార్మికులు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కొట్టినట్లుగా కూడా లేదని, కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే కార్మికుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వాలు గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం చీరాల గడియార స్తంభం,చీరాల మునిసిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి మునిసిపల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటి దాసు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు అచ్యుతుని బాబురావు,బాసి పైడైయ్యా,మునిసిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

**చీరాల :** పోరాటాల ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కులను కాపాడుకోగలరని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.మే డే సందర్భంగా చీరాల పట్టణంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పలుచోట్ల మేడే జెండాలను నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా హరిప్రసాద్ నగర్ సెంటర్లోని భవన నిర్మాణ కార్మికుల సంఘం మేడే జెండాను కుంచాల వెంకటేశ్వర్లు, కారంచేడు గేటు వద్ద ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంఘం జెండాను పల్లపు శ్రీను ఆవిష్కరించారు, తదుపరి ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ వద్ద ఆర్టీసీ కార్మికులు,భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు,ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు అందరూ కలిసి మేడే జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తదనంతరం మేడే జెండాలతో దేశాయిపేట వద్ద గల సివిల్ సప్లై గోడౌన్ వద్ద సివిల్ సప్లై కార్మికులు అత్యంత ఘనంగా మేడే కార్యక్రమాలు బాసి పైడైయ్యా అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మేడా వెంకటరావు, భవన నిర్మాణ కార్మిక చీరాల సంఘ అధ్యక్షులు పల్లపు శ్రీను,వైస్ ప్రెసిడెంట్ కుంచాల వెంకటేశ్వర్లు,సిపిఐ నియోజకవర్గ చీరాల కార్యదర్శి సిహెచ్ ప్రకాష్ బాబు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె శ్రీనివాసరావు,ఎం శ్రీనివాసరావు,బాపట్ల జిల్లా ఆర్టిసి నాయకులు కే వి రావు,సివిల్ సప్లైస్ కార్మికులు, భవన నిర్మాణ సంఘం కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

**విశాలాంధ్ర - నిజాంపట్నం :** మేడే సందర్భంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను సోమవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో మోగదరమ్మ తల్లి అటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సీఐటీయూ జెండాను అటో యూనియన్ అధ్యక్షులు జి.ఎలిషా, ఎస్ఎఫ్ఐ నిజాంపట్నం మండల అధ్యక్షుడు ఎన్.శివశంకర్ ఆవిష్కరించారు. అనంతరం శివశంకర మాట్లాడుతూ కార్మికులందరికీ 137వ ప్రపంచ కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల కేంద్రంలో కార్మికులు, ఆటో యూనియన్, సిఐటియు నాయకులు డి. బాలకృష్ణరెడ్డి, వి.నవీన్, ఏ.చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పిట్టలవానిపాలెంలో :** ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను సోమవారం పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెంలో సిఐటియు (సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ అధ్యక్షులు మెండు మహేంద్ర భాస్కర్ రావు, సిఐటియు నాయకులు కె.శరత్ సిఐటియు జండాను ఆవిష్కరించారు.అనంతరం పేటేటి వెంకటేశ్వర్లు (బాబు), వేము చిన్న ప్రసాదు వృత్తిరీత్యా కార్మికులైనటువంటి వీరు మేడే అంటే ఐక్యత సమానత్వం కలిగి ఉండటమేనని ఎవరు కూడా ఆకలి పస్తులు ఉండకూడదని సేవా భావంతో ఖాజీపాలెంలోని వృద్ధులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మద్దాల డేవిడ్, హనీఫ్, నత్తల సునీల్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతుల్లో ఆందోళన

**విశాలాంధ్ర - రేపల్లె :** అకాల వర్షంతో మొక్కజొన్న రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మండలంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో కురిసిన భారీ వర్షానికి ఇరిసిన మొక్కజొన్న పంట కల్లాల్లో తడిసి ముద్దయ్యాయి. రేపల్లె మండలంలో 6 వేల హెక్టార్లలో మొక్కజొన్న పంటను సాగు చేస్తుండగా 3 వేల హెక్టార్లలో తెల్ల జొన్నను సాగు చేస్తున్నారు. కొందరు రైతులు కండెలను పొలాల్లోనే ఉంచగ, మరికొందరు మొక్కజొన్న పొప్పులను రోడ్డు పైన, కల్లాల్లోను ఆరపోశారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో పెనుగాలుల తో కురిసిన వర్షాలకు తడిసి పోయాయి. రేపల్లె మండలంలో 56 మీమీ వర్షపాతం నమోదైంది. ఇప్పటి వరకు మొక్కజొన్న వేసేందుకు రైతులకు ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చులు అయ్యాయి. ప్రస్తుతం మొక్కజొన్న క్వింటాకు ధర 1700 ఉంది, మొక్కజొన్నకు ధర లేకపోవటం, అకాల వర్షాలు రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోన్నయని వాపోతున్నారు. పంటనష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో డీఎస్పీల సహకారం మరువలేనిది : ఎస్పీ

**విశాలాంధ్ర - చీరాల :** శాంతిభద్రతల పరిరక్షణలో డీఎస్పీల సహకారం మరువలేనిదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఇటీవల జరిగిన డిఎస్పీల బదిలీలలో బాపట్ల డి.ఎస్.పి ఏ.శ్రీనివాసరావు ఆత్మకూరుకు, చీరాల డి.ఎస్.పి పి.శ్రీకాంత్ బదిలీపై వెళుతున్నందున సోమవారం రాత్రి జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులు డిఎస్పీలకు వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ1991వ బ్యాచ్‌కు చెందిన సివిల్ ఎస్.ఐలుగా పోలీస్ శాఖలోకి ప్రవేశించిన బాపట్ల, చీరాల డిఎస్పీలు విధి నిర్వహణలో ఎంతో అంకిత భావంతో పని చేశారన్నారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో పోలీస్ శాఖ బలోపేతం కావడంలో వారు అందించిన సహకారం అభినందనీయమన్నారు.